

# ప్రెస్టేజీకోసం

మాపాటి సంపత్కుమారాచార్య

బొమ్మారావు యిలా గోధూళి సోకే వేళ మన్మథ తాపం ప్రకోపించి వెన్నెలను చంద్రుణ్ణి చల్ల పిల్లగాలికి వరసగా తెలుగుపద్యాల్లో గేయాల్లో, జంటలు తెగపొగిడే వేళ రహస్యంగా నైనా కల్సు కుందామంటే వెధవ విలనులు అడ్డుపడితే అందరికీ విన్పించేంత రహస్యంగా ఆ చిరుగాలిసీ. వెన్నెలనూ ప్రేయసీ ప్రియులు విడివిడిగా తెగతిట్టేవేళ. బందరు బస్సుకోసం ఏలూరు బస్సుస్టాండులో నిలబడి వున్నాడనీ. ఆరోజు ప్రయాణంలో అతనికో సుందరితో ప్రణయం జరిగి తీరాలనీ 'త్రిలోకం' ఎడిటర్ నారదరావు బ్రహ్మలోకానికి చేర్చాడు వార్తని:

(భలే కథ-ఓ ప్రక్క చంద్రుడిలోకి మానవులు దిగిపోతుంటే-యింకా దేవతల కథ లెందుకో యిది సాంఘికమా పౌరాణికమా అనే ప్రశ్నకు ఒకటే జవాబు: ఇది సాంఘో పౌరాణికం.)

బ్రహ్మగారు ఫోను తీశారు. విష్ణుమూర్తిగారి కమాండర్‌న్ చీఫ్ విష్వక్సేనా నాయకంగారు ఫోను చేశాడు. పెద్దవాళ్ళతో యిదో పేచీ. వాళ్ళు డైరెక్టుగా ఫోను చేయరు. వాళ్ళ పి.ఏలతోనో మరెవరితోనో చేయిస్తారు. ఆ ప్రయాణంఅయ్యే కుర్రాడికి మాంచి అమ్మాయితో పరిచయం చేసెయ్యమని విష్ణుమూర్తిగారే ఫోను చెయ్యమన్నారట! ఆయన దగ్గరే లక్ష్మి వుందిగాబట్టీను. బ్యాంకులు వగైరా జాతీయం చేయటం బట్టి. ఆయన చెప్పినట్లల్లా చేయాల్సిందే మరి! బ్రహ్మ తనమీద తానే విసుగ్గున్నాడు.

మీటింగ్ చేసి ఓటింగ్ పెడ్దామంటే - సభ్యులంతా యీటింగ్‌కు వెళ్ళిపోయారు. అసలు కొన్ని విషయాలమీద ఏకగ్రీవ తీర్మానం చేసేసి. తనకేది తోస్తే అది చెయ్యాల్సిందే- అదే మెజార్టీ వున్న వాళ్ళు "డెమొక్రసీ" లో చేయవలసిన ముఖ్యమైన పని.

"ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే బస్ బందరు పోతుందెలా?" అన్నాడు ప్రైవేటు సెక్రటరీ.

"ఆ కుర్రాడి పర్సనల్ ఫైలేదోయ్"

"సార్, ఫోను!"

"హలో! ఏమిటీ పూర్వజన్మలో ఆ కుర్రాడు నాగుబామా? ఇద్దర్ని కరచి ముగ్గురి కర్రల్తో యుద్ధం చేసి వీరమరణం పొందాడా? - సాయం చెయ్యాలా? - సరె - సరె."

వెకిలిగా నవ్వుతూ ఫోను దింపేశాడు.

ఎంత పెద్ద పదవిలో వున్నా రికమెండేషన్‌లు వినాల్సిందే!

"బస్సు స్టాండింగ్‌లో బయలుదేరిందటసార్!" అన్నాడు ప్రైవేటు సెక్రటరీ.

ఎలానోయ్? మీరంతా చంపేస్తున్నారు. ఆ కుర్రాడికి రికమెండేషన్‌లు జాస్తీగా వస్తున్నాయ్.

అసలు వాడికి ప్రేమించటానికిగాని ప్రేమించబడటానికిగాని క్వాలిఫికేషన్లున్నాయా? ఏమన్నా!"

"ఆ ఉన్నాయండి. తల్వాపుకట్టు మీసం, బైట్ ఫాంటు వేషం- ఉంగరాలజుట్టు."

"ఇవి సరేనోయ్! యింకా యితర గుణాలు"

వెంటనే నోరు తెరచుకుని సెక్రటేరియట్‌కు ఫోన్ చేశారు:

"ఆ అబ్బాయి కథ ఓ వారపత్రికలో పడింది."

ఇంకేం, కవిత్వం వచ్చున్నమాట! అయినా ఇంత త్వరగా ఓ ప్రేయసిని ఎందు కంటబెట్టాలి?"

"ఇతని రచన ఒకే ఒకటి పడటంతోటే శాపం పోయి గృహస్థుఅవుతాడని అమ్మగారు వరమిచ్చారుటండి:"

"అమ్మగారెవరోయ్!

అదేనండీ మన అమ్మగారే, సరస్వతమ్మగారు.

మహేంద్రగారి-చీఫ్ సెక్రటరీ బృహస్పతిరావు గారు చీటీ పంపారండీ."

"విప్పి చదవ్వోయ్."అన్నారు బ్రహ్మ ఓ ముఖ్యమంత్రిలాగా కూర్చొని.

సెక్రటరీ బుగ్గనిండా గాలిపట్టి కవరులోకి పంపి ఓ కాయితం ముక్క తీశారు.

"బ్రహశ్రీ వేదమూర్తులు పూజ్యులు."

చాల్లేవోయ్? అవన్నీ మామూలే! విషయం చదువు."

విషయం సబ్జెక్టు- అంటే కుర్రాడి బందరు ప్రయాణం.

"ఏడ్చినట్లేవుంది ఏం రాశాడేం!"

వాడు చచ్చినా సాయం చెయ్యొద్దనీ, వాడికి వచ్చే గర్వం అనీ.

సరేలే! ముందాబస్సు ఏలూరు పొలిమేర దాట

కుండా ఆపెయ్యి. తర్వాత ఆలోచిద్దాం. బ్రహ్మ తన గోళ్ళతో మాడు బయక్కాబోయి బట్టతల అవటంవల్ల నెత్తురు చిమ్ముతుందేమోనని భయపడి మానేసన్నాడు.

"ఎలా ఆపాలిసార్ ! ఆ బస్సును !"

"చంపేయుండోయ్ ! అది ఆర్.టి.సి. బస్సేగా. ముందు టైర్లు రెండూ బరెస్ట్టచేసెయ్యి."

లాభంలేదండీ ! ఆ బస్సులో రెండు స్టెప్నీ టైర్లున్నాయి. పైన మెకానిక్ యిన్స్పెక్టర్ పేరి రంగనాథం దాన్లో ప్రయాణం చేస్తున్నాడు."

వాడెందుకు పోనిచ్చారు ? ఆ బస్సులో.

"ఆయన మిసెస్ జంక్షన్‌లో టీచరుగా పని చేస్తోంది. రమ్మని ఉత్తరం రాసిందిట."

"ఇప్పుడే మంత తొందరో !

ఆ సంగతి మన్మధుడుగారు చెప్పాలి !"

"ముందా కాయన ఏదో ట్రబుల్ వచ్చి నడవకుండా చెయ్."

"ఎంత సేపు దిలే చేయించ మంటారు ?"

"ఓ అరగంట చాలు ! యీ లోగా ఏదోటి నిర్ణయిద్దాం."

"బస్సు యిప్పటికే గంట లేటుట సార్ !"

"ఏడ్చింది లేవోయ్ టోడి పంక్చ్యుయాలిటి ! పో, పో ! నన్ను ఆలోచించుకోనీ."

ప్రైవేటు సెక్రటరీ వెళ్ళిపోయాక బ్రహ్మ మళ్ళీ ఆలోచనలో పడిపోయాడు. ఈ సృష్టికార్యం వుండే అబ్బే ! యిది ఒక్క తలతో చేయలెం ! ఎన్నో జ్ఞాపకా లుండాలి. ఉదాహరణకి దాతుగ్రుప్తులోంచి కోడిపిల్ల బయటికి వచ్చిందనుకో ! యింకేముంది ! బ్రహ్మకే మెదడు లేదు పొమ్మంటారు.

"అమ్మగారేరీ !" ఒక సేవకురాలిని అడిగారు.

"అవతల గదిలో - చదువుకుంటున్నారు."

ఖర్మ దానికొకటే చదువుల పిచ్చి. నేను చదివి చదివి, ఇంత వరకూవచ్చానా ! ఇదిగో ఇలాఅన్నా నని దానితో చెప్పకు !"

శ్రీకృష్ణుడు సత్యభామ విషయం తలచుకున్నాడు అయినా సరస్వతి కీసంగతి తెలిసిపోయింది.

"ఏం ? పిలిచారా ! యీ నవల చాలా ఇంట్రెస్టుగా వుంటేనూ, అయినా మీరా పనిమనిషితో ఎందుకూ అలా అనటం ?" అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిలాగా అడిగేసింది."

"నేనేమన్నా అన్నానా ? అదే చెప్పివుండవచ్చు.

"అబ్బే నాకొకరు చెప్పాలా ? మీరు మనసులో అనుకుంటే నాకది తెలిసిపోదూ !"

"ఏమైతేనేం ! నా నెత్తిమీదకో సమస్య వచ్చి పడింది"

"ఏ తలమీదకి ! అదే ఎన్నో తలమీదికి !"

"అయ్యో ! రాత ! యిప్పుడూ వేళాకోళమేనా ? ఏదైనా ఉపాయం చెబుతావేమోననీ !

"ఉపాయమా ? నేనా ! మీ కిందరు మంత్రులుంటేను"

"ఏం లాభం యీ మధ్య ఏ మంత్రి ఏ శాఖలో పనిచేయాలో వాళ్ళు మరచిపోయారట. ఒక్కొక్కడు యీ మధ్యవచ్చి "ఏమండీ నేనూ మంత్రినేనా ?" అని అడుగుతున్నారు. సరె ! వాళ్ళ గొడవకేంగాని నువ్వే చెప్పిందావుగా "కార్యేషు మంత్రీ" అని ఎవరో కవిగారితో.

"పోనీండి యిప్పుడేం కావాలో చెప్పండి: యీ నవలలో ప్రియుడు ప్రియురాలు మొట్టమొదటి సారిగా కల్సుకోటం చదువుతున్నాను. హిందీ సినీ పాటల రచయితలు దాన్ని "పహిలీములా ఖాత్" అంటారు. ప్లీజ్ డోన్ట్ డిస్టర్బ్‌మి" సరస్వతి బ్రతిమిలాడిన ధోరణిలో అంది.

"పోనీలే: యిక్కడ నాకూ అలాంటి ఘట్టమే ఓటి వచ్చిపడింది."

"చెప్పండి త్వరగా."

"అదేనే: మర్చిపోయాను. సెక్రటరీ కోసం బెల్లు మోగించబోయి మానేశాడు.

"అమ్మోరాత: మీకు మతిమరుపు జాస్తీ అని తెలుగు కవులు ఎప్పుడో డిసైడ్ చేసేశారు. ఆ వేదాలు నాలుగూ బుర్రలో యిరికించుకొని కాస్త మెదడు ఉండేందుకే చోటు లేకుండా చేసికొన్నారామె."

"ఆఁ ఇప్పుడు జ్ఞాపకానికి వచ్చింది" బ్రహ్మ అరచేత్తో తన మజ్జా ముఖాన్ని ఒక్క గుద్దుతో మళ్ళా పని చేయించాడు.

"భారతదేశం తెల్సుగా ?"

"ఆ — తెలీకేం ! అక్కడంతా ఆడవాళ్ళదే పై చేయి."

"దాన్లో ఆంధ్రప్రదేశం తెల్సుగా ?" అన్నాడు బ్రహ్మ ఆమెను కొంచెం దగ్గరగా రమ్మని చెయ్యి పట్టుకొని.

"తెలీకేమండీ ! మొన్న సాహిత్య ఎకాడమీ ఎవార్డు రాని భాష అదేనాయె "

సార్-సార్. బస్సుకు బ్రేకులు పనిచేయనీకుండా చేస్తే రోడ్డుమీదజనం నల్గురిమీద బస్సు (విచ్చేన వేసుకొని ఎక్కినట్లు) ఎక్కి నల్గురూ అక్కడి కక్కడే ప్రాణాలు వదిలేశారు".

సెక్రటరీ లోపలికి రాబోయి కళ్ళమూసుకొని తర్వగా సినిమాడైలాగు చెప్పినట్లే చెప్పేశాడు. మేనర్సు తెలీనోయ్ ! "ఫూలిష్ రాస్కెల్ ఇడియట్" అందామనుకున్న బ్రహ్మ - ఆ సమస్య చాలా అర్జెంటుదని జ్ఞాపకానికివచ్చి కోపాన్ని దిగ మ్రింగాడు.

"కమిన్ ! పోనీయవో. వాళ్లుచస్తే మనకేం !

"మీ రాసల్గురకు "డెత్ డేట్" వేరుగా వేశారుట సార్ ! పైన ఒకళ్లు టి. బి. తో, మరొకళ్ళు కాన్సరుతో, యింకోడు బస్తాలకొద్దీ ట్యాబిలెట్లు మ్రింగుతూ, ఒళ్ళంతా చిల్లుపడేలాగా ఇంజెక్షన్‌లు పుచ్చుకుంటూ- పేరు తెలీని రోగంతోనూ, నాలుగో వాడు రైలుప్రమాదంలో చస్తారని వ్రాశారట సార్ ! వాళ్ళనేం చేయాలో- యిలా అర్ధంతరంగా వాళ్లు చనిపోవటానికి వీల్లేదనీ, యిది మీ ప్రిస్టేజి క్వొశ్చన్ అనీ యమధర్మరాజుగారు గుర్తుచేస్తున్నారు.

"చచ్చాంపో! ఆ నల్గురినీ బ్రతికించెయ్యమను".

అలాచేస్తే యమలోకంలోని నల్గురితోపాటు అందరూ మా ప్రాణాలు మాకు యిచ్చెయ్యమంటారు సార్ !"

"ఆలోచిద్దాంలే వెళ్ళు. ముందు వాళ్ళని బ్రతికించెయ్."

"అప్పుడే ఆ చచ్చినవాళ్ళ భార్యలకు డెత్ సర్టిఫికెట్లు యిస్తే వాళ్ళు లైఫుఇన్సూరెన్సు ఆఫీసుకు పరిగెత్తారుట సార్."

"చూద్దాం. ముందా బస్సును ఆపేసెయ్ కదల నీకుండా !"

"ఆ పని పోలీసులే చేసేస్తారు సార్ ! ఆ డ్రయివర్ను జైల్లో వుండాలని మీరేం గీకలేదు సార్ !'

"చంపేస్తున్నారోయ్ మీ రంతాను. పావో ! తర్వాత ఆలోచిద్దాం !"

ప్రయివేటు సెక్రటరీ వెళ్ళిపోయాడు.

"ఏమిటండీ యిదంతా ! చంపటం ! మళ్ళీ బ్రతికించేయటం ! యిలాచేస్తే అఖిల భారత చనిపోయిన వాళ్ళ సంఘం ఒకటి పెట్టి, మీ మీద దండయాత్ర చేస్తారు. అసలే ఎక్కడా మీకు పూజలు - పూలు లేనే లేవు. పూలు రోజుల్లో గూడా ఒక్క పువ్వు పూసికే రాదు."

"ఏం చెయ్యనూ యిదంతా ప్రిస్టేజికోసం చేస్తున్నాను. దీనిలో నీ భాగమూ ఉంది !"

నేనేం చేశానూ ?

"అదే చెబుతున్నాను. బామ్మారావనే కుర్రోడు ఒకడున్నాడు.

"అదేం పేరూ ? కుర్రాడు అంటే ఎదేళ్ళ లోపువాడా ?

"అబ్బే అతనికి ఓ పాతికేళ్ళుంటాయి."

"ఏం పేరండీ అది !" అంది వస్తున్న నవ్వును బలవంతంగా ఆపుకుంటూ "నిక్ నేమా ?"

"ట్రిక్ నేము. అతని యింటిపేరులో మొదటి అక్షరం "బా" అతని పేరు మాధవరావు. ఆ రెండు మొదటి అక్షరాలు కల్పితే బామారావు అయింది. ఉచ్చారణా సౌకర్యం కోసం మొదటి అక్షరానికి వత్తు యిస్తే "భామారావు" అయింది. అలా పిలిపించు కోటానికి వాడు ఒప్పుకున్నా. ఏ భామలు కల్సుకోటానికి ఒప్పుకోపోవటం వల్ల రెండో అక్షరానికే వత్తుయిస్తే "బామ్మారావు" అయింది."

"ఎలా ? భలేగా ఉందే.

ఆ పేరుతో వాడురాసిన కథ ఓ వారపత్రికలో పడింది నీ దయవల్ల.

ఇంకా భూమ్మీద నా గౌరవం నిలబెట్టేవా రున్నారన్న మాట !

ఆ పత్రికలో పడటంతోటే ఆ కుర్రాడు కాస్తా ఎవర్నయినా ప్రేమించేయాల్సిందే అని పట్టు పట్టుక కూర్చున్నాడట! అలా తాను చేయలేకపోతే ఏమేమిటో చేస్తానని ఘోర ప్రతిజ్ఞ పట్టేశాడట ! వాడి నిశ్చయాన్ని, వాడి స్నేహితులు, తన్ మన్, ధన్, హన్‌లు ఓ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు."

"అవేం పేర్లు అరవం భాషవా? హిందీవా?"

"తెలుగు పేర్లే! ఒకబ్బాయి రతన్ అయితే 'ర' మ్రింగేశాడు. ఇంకో ఆయన జగన్నాధం అయితే అన్ని అక్షరాలు పైతెంటు బ 'ధన్' అయ్యాడు.

"సరె - సరె: మిగత పేర్లు రామన్ అయితే మన్, మోహన్ అయితే హన్ అయివుంటుంది. అయితే ఆ కుర్రాడి కోరిక తీరిస్తే ఏం?"

## ధరలపెరుగుదల - బ్రిటిష్‌రాణిపేదరికం!

ప్రస్తుతం చుక్కలంటుతున్న ధరలలో బ్రిటిష్‌రాణికిచ్చే భరణం నాలుగు లక్షల డెభై ఐదువేల పౌనులు - అనగా ఏడాదికి 95 లక్షల రూపాయలు - ఆమె హోదాకు ఏమాత్రం చాలవని గుత్త పత్రికలు ఎమ్పీలు వగైరా ఆందోళన లేవదీశాయి. ఇదంతా చూస్తే "మొత్త చూసి పీటవేయమన్న సామెత గుర్తుకొస్తుంది.

పై భరణంగాక బ్రిటిష్‌రాణికి డచ్ ఆఫ్ లాంకెస్టర్ జమీందారీ కమతాల నుంచి 2 లక్షలపౌన్లు అనగా 40 లక్షల రూపాయలు సుమారు - ప్రతియేటా ఆదాయం వస్తున్నది. ఇదీగాక అట్లాంటిక్ దేశాలలోని సిరాసులనుంచి పెట్టుబడులనుంచి బ్రిటిష్‌రాణికి మరెంతో అంచనా తెలియని ఆదాయం ధారాపాతంగా వస్తుంటుంది.

వ్యక్తిగత ఆస్తులనుంచి ఆదాయాలుగాక రాణీ భర్త డ్యూక్ ఆఫ్ ఎడింబరోకు బ్రిటిష్ ప్రభుత్వం 40 వేలపౌన్లు ఏటా చెల్లిస్తున్నది. రాణీ తల్లికి 70 వేల పౌన్లు, డ్యూక్ ఆఫ్ గ్లౌసెస్టర్‌కు 35 వేల పౌన్లు, రాణీ చెల్లెలు మార్గరేట్ ప్రిన్సెస్‌కు 15 వేల పౌన్లు ముడుపు ఏటా యిస్తున్నది. ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌కు డచ్ ఆఫ్ కార్న్‌వాల్ కమతాలనుంచి పెద్ద ఆదాయం ముడుతుంది.

కార్మికుల వేతనాల పెంచాలన్నప్పుడల్లా దేశం దివాళాతీస్తుందని గుత్త పత్రికలు, కన్సర్వేటివ్ నాయకులంతా వాపోతుంటారు, కాని దాదాపు కొన్ని కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్న బ్రిటిష్ రాజవంశం భరణాలను అధిక ధరల కనుగుణంగా పెంచాలంటూ ఈ ప్రబుద్ధులు యిపుడు వాదిస్తున్నారు. ఒక అంచనా ప్రకారం రాజవంశపు మొత్తం పెట్టుబడులు 6 కోట్ల పౌన్లు - సుమారు 120 కోట్ల రూపాయలు - మాత్రమే వుంటాయట. అలాంటి బ్రిటిష్‌రాణికి అధికధరలపేరుతో భరణాలను పెంచాలని హృదయావేదనను వెల్లడించడం కంటే సిగ్గుచేటు మరేమివుంటుంది?

---

"అదే యిప్పుడు పట్టుకొన్న సమస్య! నేను వాడి "ఘటన"లో అలా రాయలేదే! పైన నువ్వేమో ఒక్క కథ వాడిది ప్రచురింపబడితే వాడి శాపం తీరిపోయి వాడో గృహస్థు అవ్వాలసి, వాడి భార్యను వాడు ప్రేమిస్తాడనీ వరమిచ్చావట!

"అంటే ఎవరిభార్యను వాళ్ళు ప్రేమించరుమరి!"

"అలాగే కానీ వాడు పెళ్ళికి ముందే ప్రేమిస్తాడట" అన్నారు బ్రహ్మగారు.

"ఇదంతా వాడి పూర్వజన్మకథలే: ఆ వరాలు యివ్వటం వగైరాలు."

"మరి ఇప్పుడు మాటో?" అంది సరస్వతి.

## 2

"లాభం లేదురా! నువ్వో పెద్ద రచయితవయ్యావా? మొదటి మెట్టు పత్రికలు. రెండోది రేడియో. మూడోది సినిమాయున్నూ, కొన్ని అనుభవాలు శృంగారానికి సంబంధించినవి సంపాయించవోయ్. ఆ తర్వాత కథలు నీయాలాగికచ్చును." అన్నారు తన్ మన్ హన్‌లు.

"ఎలా రా? పెద్ద మోహన్ చెప్పటం తేలికే గాని: చెయ్యటమే కష్టంరా ఇండియాలో." అంది భామారావు మనసు. అది పైకి అనటానికి వీల్లేకుండా కర్ఫ్యూ విధించాడు.

మొదట భామారావు కథ ఒక వారపత్రికలో మొదటపేజీలో కన్పడితే తన కళ్ళను జబ్బుచేసి వుంటుందని నమ్మకపోలేదు. కళ్ళకు దూరపువస్తువులు దగ్గర్లోనూ, దగ్గరవి దూరంగానూ కన్పరచేట్లు చేస్తాయట! అతను కళ్ళ డాక్టర్ దగ్గరకు వెళ్ళకముందే, అతని మిత్రులు అలాంటి కథను పత్రికల్లో. తాము చూశామని, తమ చూపు మీద నమ్మకంపెట్టుకోవచ్చనీ తెలిపాక - అప్పుడు తనకథ ప్రకటింపబడిందనే నమ్మకంతోపాటు ఒకటిరెండు వారాల్లో మళ్ళీ సంపాదకుడు ఓ ఘాటైన ఉత్తరంతో...

ఆహ్హా! గతవార పత్రికలో ఫలానా భామ్మారావు కథ పొరపాటున అచ్చయింది. దాన్ని రిటర్ను చేసి పంపమని మా ఉపసంపాదకునితో మరీమరీ చెబితే ఆయనకుండే చెముడువల్ల పంపమనటం ఒకటే విన్పించి. దాన్నికాస్తా ప్రెస్‌కు పంపించాడు. ముందు పంపావా అని అడిగాక "ఆ ముందే" అని అన్న ఆయన ముందుపేజీలో ఆ దచ్చురకం. నాసిరకం కథను పడేలా చేశాడు. అంచేత మా పత్రికాభిమానులకు అలాంటి నాటుకథ అందించినందుకు బాధపడుతూ విచారపడుతున్నాం!" అని రాస్తారేమోనంటే ఆ పత్రికలో అలాంటివేం కన్పడకపోగా పైగా దాన్ని మెచ్చుకుంటూ ఉత్తరాల "వరం" కురిపించారు.

దాంతో భామ్మారావుకు వేదాంతపరంగా సందేహాలు ఉలికి వచ్చాయి.

"ఏమిటీ! నేను అనే పదార్థాన్ని ఉన్నానా? ఉంటే యీ కథ రాశానా? రాసి దాన్ని పోస్టు చేశానా! చేస్తే (ఎన్ని ఉత్తరాలు పోస్టు అయినవి అందటం లేకుండా పోటంలేదు.) ఇది తిన్నగా ఆ సంపాదకుడికి అందిందా? అంతా మిథ్య నేనూ లేను, పత్రికాలేదు కథలేదు!"

"ఇక ప్రతిజ్ఞబట్టి ఒక్క స్త్రీ మనసులో వన్నా చోటు చేసుకోరా. నో వేకెన్సీ బోర్డుమాని" అని తన్ ధన్ హన్ మన్‌లు బోధచేశారు.

"ఎలారా నాకు ఆడవాళ్ళను చూస్తేనే చలీ వణకూ. చెమటల్తో జ్వరం వస్తుంది. పైన వాళ్ళతో మాట్లాడాలంటేనే గొంతు బొంగురుపోయి, మూసుకపోతుంది. మెదడు పనిచేయదు. మొన్న మ మూతో టైపిస్టు మనిషిమనసినప్పుడు ముకుందలక్ష్మి.

"ఏమండోయ్ మీ పేరేమిటో మర్చిపోయాను" అంది. దాంతో నేను "భా" అనే మొదటి అక్షరం మింగేసి "ధవరావు" అన్నాను. "ఉద్ధవరావేనా" 'వే'లాంటి అక్షరం ఉండేమో అని పట్టుతో హిట్టు చేసింది అన్నాడు భామ్మారావు.

మళ్ళీ ఓసారి ప్రయత్నించవోయ్. లేరా లే! తొందరగా ప్రతిజ్ఞ బట్టేయ్" అని ప్రోత్సహిస్తే వీరో (హీరో) కావాలనుకున్న భామ్మారావు యిలా కాయితమ్మీద రాసేసిన ప్రతిజ్ఞ చదివేశాడు.

"తెలుగు సినిమాలలో కౌగిలింతలు చూపించటం మానినా మాననీ! రేషను షాపుల్లోనూ బియ్యం బ్లాకులో అమ్మినా అమ్మనీ, సినిమా టికెట్టుకు బ్లాకు మార్కెట్టు లేకుండా దొరికినా దొరకనీ, ఆసుపత్రులలో డాక్టర్లు రోగుల్ని శ్రద్ధగా చూసినా చూడనీ, బస్సు కండక్టర్లు డబ్బులు పుచ్చుకొని టికెట్లు యిచ్చినా యివ్వనీ. నేను మాత్రం యీ రోజు ఎవరినైనా ప్రేమించి తీరుతాను."

"ఒకవేళ యీ ప్రతిజ్ఞ తప్పితే మాట తప్పను: మా ఆఫీసరు మీదే ఒట్టు! ఒకవేళ ఫెయిలయి ఆమరణ నిరశనం పట్టి. అదీ కాకపోతే వస్తున్న బస్సుక్రింద పడి చక్రం చప్పుడు కాకుండా చచ్చిపోతాను." అని ఘోరంగా అన్నాక భామ్మారావు బంపరు ప్రయాణం అనే మినతో ఓ చిన్నదాన్ని తన దాన్నిగా చేసుకోవాలనీ - ప్రయాణానికి పెద్ద సామాన్లు ఉంచుకోరాదనీ, తన కథ పడ్డ ఆ వార పత్రిక చాలా కాపీలు కొనైనా యితరులకిచ్చి "కథా రచయితలు కొంతల్ని కదిలించగలరు" అనిబుజాష ఎరచాలని అతని స్నేహితబృందం తీర్మానించారు.

శృంగార రసం పుట్టు పూర్వోత్తరాలు, ఆ

రసం ఎప్పుడు ఎక్కడ పుట్టేనీ. ఎవ్వడు నీరసం పుట్టించేది! ఎప్పుడు రసాభాసం అయ్యేదీ దామ్మారావు చదివిపారేసి జీర్ణం చేసికొన్నాడు. ఆ సాయంత్రమే బండెక్కి ప్రయాణం పెట్టుకొన్నాడు బండెక్కి ఎందుకు వెళ్ళాలనే ప్రశ్నకు ఒక్కటే జవాబు. దామ్మారావుగారు దామ్మిగా రొకరు ఇంకా బ్రతికి ఉండటమే కారణం.

# 3

బస్సంతా కలియజూశాడు రామా రావు. మన్మధుని మొదటి బాణం అంతా కండతో చూడటమే గాబట్టి దామ్మారావు క్రిందిచూపూ వాలుచూపూ, పక్కచూపూ చూసి చివరకు పైచూపుచూస్తూ పిల బడ్డాడు. తను ప్రేమించే స్త్రీ అదే కథానాయిక అవివాహిత అయివుండాలి. ఆమెకు మనసంటూ వుండాలి. అదెవరికీ తాకట్టు పెట్టడం గానీ, గుత్తా కియ్యడం లాంటి పనులేవీ చేయకుండా వుండాలి. అతడు కలిసే యువతితో స్వేచ్ఛగా మాట్లాడ్డానికి, అవసరమైతే ధైర్యంగా మనసులు యిచ్చి పుచ్చు కోటానికి సిద్ధం అయివుండాలి.

ఇక ప్రేమించే విధానాలు ఎలా? తెలుగు సినిమాలు జానపదాలతో సహా జ్ఞాపకం పెట్టు కున్నాడు. ఏదైనా ప్రమాదం జరిగితాను ఆ యువతిని రక్షించటం వంటి (వీ) హీరోచిత కార్యం చేయడానికి ప్రమాదాలు అంటేనే తనకు భయం. అతని చుట్టూ విల్చున్న స్త్రీలను పరకాయించాడు. చూపులు అందుబాటులో యిద్దరే కన్పించారు. ఒకామెకు నల్ల కళ్ళద్దాల జోడు పెట్టుకొని ఎటు చూస్తోందీ తెలీకుండా ఉన్న అపరభూముకు లాగా వున్న- ఆయన బాడీగార్డులా వున్నాడు! ఆ బస్సే వంటగాడు అని దామ్మారావే కీచకుడనీ అనుకొని "వికృతపు చావు చంపవేదుక పనితే?" ఇది కాదు యిది చెయ్యి అని తెలీకుండా చేసేస్తే. అందుకని దామ్మారావు ఆ స్త్రీని మన్మధుడు రెండో బాణం వేయకుండానే జాగర్తపడ్డాడు

ఇక రెండో అమ్మాయి అచ్చు గిరీశంగారి బుచ్చమ్మ లాగానే వుంది లవ్‌సిగ్నల్స్ తెలీనిదాని లాగా! ఆమెనుచూసినా పొరపాటున కన్నుకొట్టినా ఆమె దాన్ని లైటుగాతీసుకొని ఊరుకునేది. ఇంతలో మూడో వ్యక్తి, నాలుగో వ్యక్తి ఆ బస్సులోకి ప్రవేశించారు. ఆ వచ్చిన వాళ్ళలో మూడోవ్యక్తి తన యింటి ప్రక్క పనిచేసే అప్పలమ్మలాగా వుంది పోనీ ఎలాగో అలా ఎడ్జస్టు అవుదామంటే ఆవిడ తనవంక చూడటమే లేదు. 'అప్పలమ్మ వంటి పిల్ల లేదోయి లేదోయి" అందామంటే తనకి తెలుగు కవిత్వం రాలేదు. తెలుగు కవిత్వం అని ఎందుకంటున్నానంటే తెలుగు కవులు అందరూ స్త్రీలను వర్ణించేశారు. ఆడకవులు (వీళ్ళని కవయిత్రులు అనాలిగామాల్సి!) మాత్రం పురుషులను వర్ణించకపోయినా!

నాలుగో అమ్మాయిని చూస్తే కొంచెం పూత బుల్‌గావుంది. అందులోను దామ్మారావుకు కవిత్వం వచ్చేసింది, ఆ అమ్మాయి కళ్ళు తెలుగు లేడికళ్లు వటుం సింహం. జుట్టు తుమ్మెద ఊరువులు ఏనుగు తొండాలు అన్నీ జంతులక్షణాలే! అయినా ఆ అమ్మాయి వెంబడే ఓ ఘాటి ఎస్కోర్టుగా వుంది ఆమె ముసలమ్మ. పళ్ళూడి ఫల్గుణకంలాగావుంది. దామ్మారావుకు మాత్రం హీరోయిన్ వెంబడే మరో ముసలమ్మ ఉండటం ఎంతమాత్రం గిట్టలేదు. అలా చేసిన ఆ బ్రహ్మను కసిదీర తిట్టుకొన్నాడు. అసలు బస్సు ఆగిపోయిన చోటుకు దగ్గర్లో ఓ తోటవుంది. అది వసంత ఋతువు కాకపోయినా చిగురాలు ఆ పూలతోటలోనుంచి పూలనుంచి సువాసనా, తడి మోదిగా తీసుకొని గాలి వచ్చేసింది. పోనీ ఆ తోటలో చక్కగా సినిమాలోలాగా గళం ఎలావున్నా యుగళ గీతం పాడుకుందామంటే ఆ యువతితో మాటలే కాలేదాయె ఆ పక్కనేవున్న వేపచెట్టుపైన మామిడి చెట్టు అనుకొని కూస్తున్న కోకిలో కాకో మరి. రెండుమూడు కూసింది. ఇవన్నీ విరహతాపాన్ని ఎక్కువ చేస్తున్న వనటానికి యిదే పెద్ద తార్కాణం అయింది

డ్రైవరు ఫలీ ఆశ్చర్యం వేసింది. ముందు

---

ప్రముఖ ఫ్రెంచి రచయిత అలెగ్జాండర్ డ్యూమాస్‌కు కోపం ఎక్కువ. ఒకరోజు నౌకరు తను చెప్పినపని చెయ్యలేదని కోపంతో ఇలా అన్నాడు.

"నువ్వు పిచ్చివాడివో నేను పిచ్చివాడినో నా కర్థం కాకుండా వుంది."

"నిజం! మీరు (మంచివారైతే) పిచ్చి వాళ్ళని నౌకర్లుగా ఎందుకు పెట్టుకుంటారు." ఆ నౌకరు తడుముకోకుండా సమాధానం చెప్పాడు.

— డి. కృష్ణమోహన్

---

బస్సుక్రిందనుండి "హాయ్" అన్నట్టుండి యిప్పుడేమో మళ్ళీ లేచి కూర్చున్న నలుగురినీ చూడంగానే డ్రైవరును అరెస్టుచేద్దామని వచ్చిన పోలీసులు ఏం చెయ్యాలో తెలీక బండా వంపరం అప్పుడు విల బడ్డ స్కూలు పిల్లలా విల్చున్నారు. దామ్మారావుకు కొద్దిదూరంలోనే బస్సుదిగి ఆ యువతీ, వాళ్ళ మామ్మ నిలబడ్డారు.

ప్లాస్కులో కాఫీ అయిపోయింది. "ఎవాశనం" ఒక్క వేసుకోవాలి. కాస్తకాఫీ తెచ్చిపెట్టవే కాంతా! బస్సు బయలుదేరితే ఆపించేస్తాను నేను!

'ఎవాశనం కాదే 'ఎవాసిన్' సరే!" అంటూ కాంత అనబడే ఆ కథానాయిక వయ్యారంగా ప్లాస్కు ఊపుతూ వెళ్ళిపోయింది

దామ్మారావు మనసు ఆమెను వెంబడించమని తొందర పెట్టింది. పదిగజాల దూరంలో ఉన్న ఆమెను వెంబడించటానికి అతనికి కాళ్ళు రాలేదు. ఆమెతో ఏం మాట్లాడాలో, ఎలా ప్రారంభించాలో తెలీకపోయింది.

'ఇదిగో! ఓ మాట!"

ఏవిటండి! మాస్టారు!

మరే - మరే! చెప్పలేకపోయాడు.

"ఆఁ ఆఁ. సరెలె! అర్థమైంది - నన్ను చూస్తుంటే మీ మనసు విల్వటం లేదుగదా!

"ఆ - అదే! చెప్పలేకపోతున్నాను.

"ఆపాటి గ్రహించే తెలివి వుంది! మాస్టారూ! మీరు నన్ను వివాహం చేసుకోవా లనుకుంటు న్నారు అవునా "

"భలేగా కనిపెట్టేశారు! మరి మీ కేమన్నా అభ్యంతరం! వుందా?"

"ఏం లేదే! మీరు కథలుకూడా రాస్తుం టారా? - యింకా!

"నేను లెక్చరర్ని - అమాయకుణ్ణి ఎక్సెక్ట్రా!"

తీరా కొంచెం దూరం వచ్చాక ఎంత త్వరగా తెమిలిపోయిందీ వ్యవహారం అనుకుంటూ వెనక్కి తిరిగి చూశాక దామ్మారావు ఆమెను వదిలి ఊహా లోకంలో ఓ వంద గజాలు వచ్చేశా ననుకొని - తన తప్పుకు తానే నాలుక్కరుచుకున్నాడు. ఔరా! యిందాక జరిగిందంతా మనసులో అనుకోటమే నన్నమాట! యింతలోకే ఘోరంగా మబ్బులు పట్టేసి జోరున వాన ప్రారంభించింది. ఒకయింటి గుమ్మంముందు నుల్చొని దామ్మారావు రిహార్సల్సు వేసుకుంటున్నాడు. ఆ యింటి ముందుకే కాంత గూడా వచ్చి విల్చొంది.

# 4

బ్రహ్మగారు తల పట్టుకొన్నారు. ప్రయివేటు సెక్రటరీ నుల్చొన్నాడు.

"మరెలాగండి! మీరు ఆ దామ్మారావు భార్య పేరు వేరే రాశారే!"

"పోనీ యీవిడనే అతికించేస్తే ఏం?"

"ఫేస్ రీడింగ్ ఎక్స్‌పర్టు ఆమెకు ఏడాదికి సగటున యిద్దరు పిల్లలు పుడతారనీ మొత్తం పన్నెండుగురు సజీవ పదార్థా లుంటాయని మీరు రాశారని చెబుతున్నాడు. పోనీ మనకేం?"

దామ్మారావు మొగాన్నేమో వాడికి సంతానం కలగదని రాసేశారే.

"ఎలాచస్తాం! యీ టెక్నికల్ అబ్జెక్షన్లతో సరె ఇప్పటికైనా వాళ్ళిద్దర్నీ వేరుచేసెయ్!

ఎలాసార్! ఆ మాయిత్రింక యిద్దర్నీ జతచేసి మనుష్యులను-మనసులను ఒకటి చెయ్యమన్నారే."

'అవునోయ్! నువ్వుద్యోగివి చెప్పిందల్లా చేయాల్సిందే."

"యిప్పుడేం చెయ్యాలిసార్! యీ అవకతవక పనులేవీ, నేను చెయ్యనుసార్!"

"చెయ్యవూ. చెయ్యకపోతే... చెయ్యకపోతే" బ్రహ్మ ఏదో అనబోయాడు.

మీరేం చెయ్యక్కర్లేదు నేనే రిజైను చేస్తాను.


మళ్ళీ ఆ భాగోతం ఎందుకూ? రాజీనామా రాసేయే చేసుకుందాము

"ఇప్పుడెలాగన్నా చేసేసి వాళ్ళను కలియకుండా చేసెయ్ చాలు!"

ప్రయివేటు సెక్రటరీ వెళ్ళిపోయాడు.

* * *

కాంత త్వరత్వరగా కాఫీతో బస్సుస్టాండు




## "రెండవ అశోకుడి మహారాజ్యపాలన"

రచయిత : శ్రీపాలగుమ్మి పద్మరాజు

వెల : రు. 2-00

ఎమెస్కో ప్రచురణలు, మద్రాసు.

భారతదేశపు రాజకీయ రంగంలో నడుస్తున్న చరిత్ర, కలుగుతున్న విపరీతపరిణామాలు ఏ వివేకవంతుడినైనా సరే కలచివేస్తాయి. పదవులకోసం ప్రాకులాటలు, తరంగఘాతమైన కల్లోలాలు, 'ఫ్లోర్ క్రాసింగ్‌లు'. ప్రజాప్రతినిధిసభల్లో గందరగోళాలు వగైరాలన్నీ వివేచనాపరులకు హాస్యాస్పదంగా కనబడుతున్నాయి.

ఈ పరిస్థితుల్ని రాష్ట్రాలవారీగా స్పష్టంగా వ్యంగ్యాత్మకంగా విమర్శించి, సూక్ష్మమైన నివారణోపాయం సూచించే నవల 'రెండవ అశోకుడి మూణ్ణాళ్ళపాలన'. పాలగుమ్మి పద్మరాజుగారు, వోడ్‌హౌస్ శైలివంటి తమ శైలిలో - వ్రాసిన నవల యిది.

కథా ప్రారంభంనాటికి దేశంలో వున్న పరిస్థితులు: హర్యానా శాసన సభలోని దెబ్బైముగ్గురు శాసన సభ్యుల్లో 72 సభ్యులు మూడు గ్రూపులుగా విడిపోయి యెవరికివారే మంత్రివర్గాన్ని నిర్మించుకున్నారు. ఒక్కొక్క మంత్రివర్గ సభ్యుల సంఖ్య 24 ! పరిపాలన స్తంభించిపోయింది. కొన్ని పరిణామాల అనంతరం దెబ్బైమూడో సభ్యుడు రమాకాంత్ ముఖ్యమంత్రిగా, మరో 72 మంత్రులతో సుస్థిర మంత్రివర్గం యేర్పాటయింది! సుస్థిరంగా కాలం చేస్తుంది? మొత్తం శాసన సభ్యులే 73 వున్నారు!!

బీహార్‌లో ప్రస్తుతం నగటున రెండు మూడు సార్లు చొప్పున మంత్రివర్గాలు మారుతున్నాయి. ఏ సమస్య వచ్చినా, "ఘెరావో!" అని బెంగాల్ దేశపు ప్రగతిశీల పక్షసభ్యులూ, "బస్సులుకాల్చుట, రైళ్ళు పడగొట్టుట" అని ప్రత్యేక తెలంగాణా సభ్యులూ తయారౌతున్నారు. రాష్ట్రపతి గౌరవార్థం చేసిన విందుల్లో చెప్పులు రాష్ట్రపతికేసి విసరబడుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో 'సైనికపాలన' ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతి సన్నాహాలు చేస్తున్నారనీ 'ఘెరావో చేయటం, బస్సులు తగులబెట్టుటవంటి' పనులు చేసేవారి తోలు తీస్తారనీ తెలియడంతో, శ్రీ ఖాన్ చంద్రశర్మగారు రాజ్యాంగాన్ని సవరించి, ప్రధాన మంత్రి అయ్యారు. ఈ నూతన రాజ్యాంగం ప్రకారం లోకసభ సభ్యులందరూ సంవత్సరానికి ఒక బ్యాచ్ చొప్పున - మంత్రివర్గ సభ్యులౌతారు.

మూడు సంవత్సరాలు గడిచే వరకూ - ఓడిన పార్టీసభ్యుల 'కార్యకలాపాలు' (రైళ్ళు పడగొట్టుట: దుకాణాల ధ్వంసము చేయుట వగైరాలు) తప్ప - దేశం ప్రశాంతంగానే వుంది. ఒకనాడు లోకసభలో ఎవరి చెవి యెవరు కొరికారో, యెవరిచేయి యెవరు విరిచారో తెలియని స్థాయిలో - వాద ప్రతివాదాలు సాగుతున్న సమయంలో ప్రధాన మంత్రి శ్రీ ఖాన్ చంద్రశర్మగారు హఠాత్తుగా కన్నుమూశారు.

ఈ సమయంలో 'బాలు' అనే కుర్రవాడు రాజ్యాంగంలో అకస్మికమైన మార్పు తెచ్చాడు. నవల మొత్తానికి 'బాలు' ప్రధాన పాత్ర. బాలు తండ్రి 'హత్య'కు లోనై జైల్లో వున్నాడు; తల్లి మెంటల్ హాస్పిటల్‌లో వుంది. ఎనిమిదేళ్ళ బాలూ తమ్ముడినీ చెలెల్ని సముదాయించుకుంటూ, తాను చదువుతున్న శిశక్ బాల గురుకులానికి నాయకుడై అధ్యాపక బృందానికి ప్రీతిపాత్రుడైన మళయాళీ కుర్రవాడు. 'శివసేన' కార్యకలాపాల తాకిడి అతనికి బాగానే తగిలింది.

ప్రధానమంత్రి ఎన్నిక సందర్భంగా గొడవలు జరిగి స్కూళ్ళు వగైరాలు మూసివేయబడటంతో బాలూ దేశంలోని ముప్పైవేలమంది బాలబాలికలను కూడదీసి, తారాస్థాయిలో జరుగుతున్న లోకసభను ఘెరావో చేశాడు. ఏకగ్రీవంగా ప్రధానమంత్రి యెన్నిక జరిగేవరకూ ఘెరావో సాగుతుందని, అల్టిమేటమ్ ఇచ్చాడు. ఆ దిక్కుతోచని పరిస్థితిలో, లోకసభనే రాజ్యాంగ పరిషత్తుగా భావించి ప్రజాస్వామ్యాన్ని తీసివేసి, - ప్రభుస్వామ్యం ప్రవేశపెట్టాలని తీర్మానం ప్రవేశపెట్టాడు ఆంధ్రప్రదేశ్ సభ్యుడు కనకారావు. తీర్మానం ప్రకారం ప్రభువునుకూడా అతనే నిర్ణయించాడు. వేపాడ గ్రామంలోని సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు మహామహోపాధ్యాయ పండిత మోరి అశోకవర్ధనరాజుగారు భారతదేశ సామ్రాట్టుగా అభిషిక్తులైనారు. పైశాచీభాషను రాజభాషగా, బౌద్ధాన్ని రాజమతంగా ప్రకటించారు సమ్రాట్టులు.

అయితే, మూడు రోజుల్లో ఆయన్ను పదభ్రష్టుని చేయడానికి సన్నాహాలు జరుగుతుండగా ఆయనే తప్పుకున్నారు. వారి కుమారులు శ్రీశ్రీశ్రీ సుబ్బారాయరాజుగారు అభిషిక్తులైనారు.

మ. పం. మోరి అశోకవర్ధనరాజుగారి పరిపాలనలో ఒకవిశేషాంశం. ఒక ఉద్యోగివచ్చి పన్నుల గురించి విన్నవించాడు. సామ్రాట్టులకు ఇంగ్లీషు రాదు. మళయాళం రాదు. బాలూకి తెలుగురాదు. 'టాక్సెస్' అన్నాడు ఉద్యోగి. 'పన్నులు' అని అనువదించాడు సహాయకుడైన బాలూ. అప్పుడప్పుడే తెలుగు నేర్చుకుంటున్న సమ్రాట్టుల 'పన్నులు' అంటే పళ్ళుఅని అర్థం చేసుకున్నారు. రాణీవారి పన్నునొప్పి తన వరకూ రావడం ఆయనకు విసుగువిపించింది. "నో టాక్సెస్. ఆల్ రిమూవ్" అని ఆజ్ఞాపించారు !!

పద్మరాజుగారి కథాకథన కౌశలాన్ని వివరించడానికి పైవిశేషాలు చాలు. అయితే యిది వ్యంగ హాస్య ఊహాచిత్రం'గనుక, కొంత అసహజత్వం వుండక తప్పదు. అది వదిలేస్తే మనోహరమైన నవల అనవచ్చు. పద్మరాజుగారి 'ముద్ర' శైలిలో సుస్పష్టంగావుంది. ఉదాహరణకి సమ్రాట్టులను వర్ణిస్తూ, 'కొంచెం ఘనమైన మధ్యప్రదేశం దానినుండి ప్రమాదకరంగా వ్రేలాడుతున్న ధోవతి' అని వ్రాస్తారాయన !

చరిత్ర పరిశోధకుడైన మ. పం. మోరి అశోకవర్ధనరాజుగారు, "రామాయణ కాలంలో గోదావరీ తీరమంతా కిష్కింధగా పేరెన్నికగన్నది. అని నిరూపిస్తారు ! చరిత్రకారులపైన యిదొక సెటైర్.

అయితే ఆయన తీసుకొన్న విషయం ప్రగతిశీల దృక్పథంతో సమాజానికి ఒక కర్తవ్యబోధ చేయడానికి ఎంతైనా వీలున్న విషయం. కానీ ఆయన దీనిలో మాత్రం కృతకృత్యుడు కాలేకపోయారు.

"ఎమెస్కో" సీరీస్‌లో వెలువడిన "ప్రైవేటు కాలేజీ", "నల్లరేగడి" నవలలకుతీసిపోని నవల యిది.

— రవిశర్మ

---

వచ్చేసింది. బాప్కూరావూ తానూ మాట్లాడుకొన్న విషయాలే జ్ఞాపకం చేసికొంటూ !

తన పెళ్ళి విషయం అన్నా తేలిపోయింది. తండ్రిమీద నుంచి ఒక భారం తగ్గిపోయింది. పెద్ద కట్నాలు యివ్వలేడుగదా ! తన వెనక చెల్లెళ్ళ సంగతి తర్వాత.

బస్సు బందరు చేరాక తాను బాప్కూరావుతో కలసి యింటికి వెళ్తుంది నాన్నగారితో పరిచయం చేస్తుంది...ఆ తర్వాత.

"రావే! శాంతా! బస్సు బయలుదేర్తోంది" అని అవ్వ అనటం, అందరూ బస్సెక్కటం, అది శరవేగంతో స్టార్టు కావటం ఓ క్షణంలో జరిపోయింది. మరో నిముషంలో బస్సు బాప్కూరావును దాటి దూసుకపోయింది.

తనకు జరిగిన ప్రణయం. అది ఫలించడం ఆలోచిస్తూనే వచ్చిన బాప్కూరావు అక్కడ బస్సు లేకపోటం చూసి ఆశ్చర్యపోయాడు. "అడ్రసన్నా తీసుకోలేదే" అని నాలుక ఊడివచ్చేలా కొరుక్కున్నాడు.

బ్రహ్మ ప్రెస్టేజికోసం చేసిన పని ఫలించింది.

★

Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao, at Swatantra Art Printers, Vijayawada-4